TIMES OF VARTHA (21-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/21/2025 6:06 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


తెలంగాణ మంగళవారం, 21 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 166 పేజీలు 08 వెల : 6/-


# అక్రమ వలసదారులను బహిష్కరిస్తా

- మూడో ప్రపంచ యుద్ధం రానివ్వను
- బైడెన్ చర్యలు రద్దు
- టిక్‌టాక్‌లో 50 శాతం వాటా :
- ప్రమాణస్వీకారానికి ముందు ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్: మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. దేశ సరిహద్దుల అతిక్రమణను నిరోధిస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల వ్యవధిలోనే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న కార్యనిర్వాహక చర్యలన్నింటినీ రద్దు చేస్తానని స్పష్టం చేశారు. టిక్‌టాక్ ఉమ్మడి భాగస్వామ్యంలో అమెరికాకు యాభై శాతం వాటా ఉంటుందని ప్రకటించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ వన్ అరేనాలో జరిగిన మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) విజయోత్సవ ర్యాలీని ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. 'అమెరికా చరిత్రలో ఏ అధ్యక్షుడు చేయని విధంగా ప్రజలకు అత్యుత్తమమైన మొదటి రోజును, అతి పెద్ద మొదటి వారాన్ని, అత్యంత అసాధారణమైన తొలి వంద రోజులను అందించబోతున్నాము' అని ఆయన చెప్పారు. 'రేపు సాయంత్రం సూర్యాస్తమం అయ్యే లోగా

మిగతా 7లో..



## లిక్కర్ పై ఉన్న ఇంట్రస్ట్ కవితకు పసుపు రైతుల మీద లేదు

2లో..

- ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడం హాస్యాస్పదం
- ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యల పై బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఫైర్

# కుక్కల నిధులు గోల్‌మాల్

**పేర్లు వీధి కుక్కలవి.. ప్రజాధనం దుర్వినియోగం.. విచ్చలవిడిగా పట్టణ వీధుల్లో వీధి కుక్కల స్వైర విహారం**

- ఎన్ని కుక్కలను బంధించారో.. ఎన్ని కుక్కలకు ఆపరేషన్ నిర్వహించారో అంతా మాయ?
- ఒక్కొక్క వీధి కుక్కకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పేరిట కాకి లెక్కలు
- ఒక్క వీధి కుక్కకు రూ. 1400 నుంచి 1500లు నిధులు దుర్వినియోగం
- విచారణ జరిపితే లక్షలాది రూపాయల కుంభకోణం?
- మంజూరైన నిధులు ఏమైనట్లు?
- వీధికుక్కలు కూడా సిగ్గుతో తలదించుకుంటున్నాయి??



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రోజురోజుకూ పట్టణ ప్రాంతాలలో వీధి కుక్కలు బెడద నివారణకోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ మేరకు ప్రతి మున్సిపాలిటీకి వీధి కుక్కలకు టీకాలు వేయటం, భవిష్యత్తులో వాటికి సంతానం కలగకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టేందుకు ఒక్కొక్క కుక్కకు రూ.1400 నుండి 1500లను ఖర్చు చేసేందుకు నిధులు మంజూరు చేసింది. అదేవిధంగా మున్సిపాలిటీల చైర్మన్లు, సంబంధిత ప్రభుత్వ సిబ్బంది పశుసంవర్ధక శాఖ అధికారులతో సంప్రదించి వీధి కుక్కల భర్త కంట్రోల్ కార్యక్రమాన్ని వారి పరిధిలోని ప్రతివార్డులలో చేపట్టాల్సింది. అదేవిధంగా ఏ బీసీ రూల్ 17 ప్రకారం వీధి కుక్కల అవయవాలను లెక్కించి ప్రభుత్వానికి నివేదిక పంపించాల్సింది. సెంటర్ ఫర్ యానిమల్ బర్త్ కంట్రోలర్ ప్రివెన్ శన్ ఆఫ్ డాగ్ ద్వారా కలిగే కష్టాలను ప్రతి వార్డులలోని ప్రజలకు వివరించి వీధి కుక్కలను పట్టుకుపోయి ముందుగా యాంటీ రేబిస్ ఇంజక్షన్ లను ముందస్తుగా ఇస్తూ తదనంతరం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంతో పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు సమగ్రంగా వివరించాల్సింటుంది. ఈ నేపథ్యంలో మీది కుక్కల దాడుల నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో కలిగి ఉన్న కుక్కలను వేటాడి పట్టుకెళ్ళి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లను

మిగతా 7లో..

# రాహుల్‌కు భారీ ఊరట

**అమిత్ షా పై వ్యాఖ్యల కేసులో క్రిమినల్ విచారణకు సుప్రీం బ్రేక్**



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీం కోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై రాహుల్ గాంధీ మాట్లాడుతూ అమిత్ షా ఓ హత్య కేసులో నిందితులని ఆరోపించారు. దీంతో రాహుల్ పై క్రిమినల్ డిఫమేషన్ కేసు నమోదు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువు నష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని రాహుల్ చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించడంతో, రాహుల్.. జారండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జారండ్ కోర్టు నిరాకరించింది. అనంతరం రాహుల్ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జారండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం వారిని ఆదేశించింది.

## తెలంగాణలో కింగ్‌ఫిషర్ రీ ఎంట్రీ

7లో..

సరఫరా పునరుద్ధరణకు ఓకే 20 శాతం ధరలు పెంచేందుకు సర్కార్ అంగీకారం?




# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొత్త రేషన్ విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారం చేస్తున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తాం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. ఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ప్రస్తుతం 90 లక్షల కార్డులు - 2 కోట్ల 80 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 60వేలు మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు. కొత్త, పాత ప్రక్రియ పూర్తి అయ్యాక 40లక్షల మంది రేషన్ లబ్ధి జరుగుతుందని మా అంచనా. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల రేషన్ కూడా సన్నబియ్యం ఇవ్వబోతున్నాం. సన్న బియ్యం పంపిణీ వల్ల 11వేల భారం ప్రభుత్వంపై పడుతుంది. ప్రజా పాలన, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేస్తున్నాం. లిస్ట్ లో పేర్లు రాని వాళ్ళు ప్రజావాణి, గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలి. హరీష్ రావు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. అప్పుడు బీఆర్ఎస్ మోసం చేసింది.. ఇప్పుడు మేము చేస్తుంటే అడ్డుకుంటున్నారు. కృష్ణ ట్రిబ్యునల్ అంశంలో హరీష్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. నీళ్ల విషయాల్లో కేసీఆర్ - హరీష్ రావు లిఖిత పూర్వకంగా

మిగతా 7లో..

# రేవంత్ సర్కార్‌కు చుక్కలు చూపిద్దాం

- వచ్చే నాలుగేళ్లు ప్రభుత్వంపై అవిశ్రాంత పోరాటం
- ఇది తెలంగాణ భవన్ కాదు..జనతా గ్యారేజ్
- 33జిల్లాల కార్మిక విభాగాలకు మంచి నాయకులను ఎన్నుకోవాలి
- తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ నాలుగేళ్లు కాం గ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించే బాధ్యతను బిఆర్ఎస్ కార్మిక విభాగం తీసుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రతిక్షణం గుర్తు చేద్దామని పేర్కొన్నారు. 33 జిల్లాలకు బిఆర్ఎస్ కార్మిక విభాగానికి కొత్త కమిటీలను కొత్త నాయకులను ఎ న్నుకోవాలని తెలిపారు. రేవంత్ రెడ్డికి చుక్కలు చూ పించే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. కేసులకు భయపడొద్దు, కేసుల గురించి పార్టీ నాయకత్వం, లీగల్ సెల్ కార్మిక విభాగానికి అండగా ఉంటుందని వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను

మిగతా 7లో..



TIMES OF VARTHA (21-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/21/2025 6:06 AM Page 2





## టీజీవో క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, సంఘం అమృత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వాల్ క్యాలెండర్ తోపాటు టేబుల్ క్యాలెండర్ను ఆవిష్కరించి టీజీవో బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జలగం తిరుపతిరావు, ఏటీవో రాములు, నాగమోహన్, దేవి సింగ్, ప్రవీణ్, జగదీష్, పావని, లావణ్య, జయంతి కుమారి, నాగరాజు, గంగాధర్, యోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ



### చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథ కాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుంచి 957 వరకు గల సర్వే



నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవ సాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయా లన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

## రామకృష్ణ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జాతీయ భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ శివాజీ నగర్ లో గల రామకృష్ణ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మైనర్లు బైకులు డ్రైవ్ చేయొద్దని, హెల్మెట్ లేకుండా, లైసెన్సులు సరైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్, రాహుల్, ఐరాడ్ జిల్లా మేనేజర్ వర్షా నిహాంత్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లిక్కర్ పై ఉన్న ఇంట్రస్ట్ కవితకు పసుపు రైతుల మీద లేదు

- పసుపు రైతుల కోసమే కవిత తీహార్ జైలుకు వెళ్లినట్టుంది
- నీ హయాంలో పసుపు రైతులను ఏ విధంగా ఆదుకున్నావు...?
- పసుపు రైతులపై అరవిందుకు ఉన్న చిత్తశుద్ధి కవితకు ఏమాత్రం లేదు
- చిత్తశుద్ధి ఉంటే మీ ప్రభుత్వం కేటాయించిన 42 ఎకరాలలో పరిశ్రమలు ఎందుకు స్థాపించలేదు
- ప్రపంచానికే యోగా నేర్పిన రాందేవ్ బాబాను భయాందోళనకు గురిచేసిన చరిత్ర మీది
- రాజకీయ యోధుడు డి. శ్రీనివాస్ కుమారుడైన అరవిందుకు రాజకీయం తెలియదా...?
- చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ అని మీ తండ్రి కేసీఆర్ చెప్పిండు
- అందుకే ఇందూరు ప్రజలు కవితకు కర్రు కాల్చి వాత పెట్టిండ్రు
- ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడం హాస్యాస్పదం
- ప్రజా జీవితంలో హుందాగా జీవించాలంటే నీ ఆలోచన విధానాన్ని మార్చుకో
- ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యల పై బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లిక్కర్ మీద ఉన్న ఇంట్రెస్ట్ పసుపు రైతుల మీద ఏమాత్రం లేదని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఘాటుగా విమర్శించారు. సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ., పసుపు రైతుల కోసం అలుపెరుగని పోరాటం చేశానన్న కవిత మాట్లాడిన మాటలు ప్రజలు, పాత్రికేయలే కాకుండా తన సొంత పార్టీ నాయకులు సైతం నవ్వుకుంటున్నారన్నారు. అంతేకాకుండా ఆమె తీహార్ జైలుకు సైతం పసుపు బోర్డు సాధన కొరకే వెళ్లినట్టు చెప్పుకుందన్నారు. కవిత త్రిముఖ వ్యూహం గురించి మాట్లాడుతుందని, వాళ్ల కుటుంబ త్రిముఖ వ్యూహం ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఆస్తులు కూడబెట్టడం, ప్రజలను హింసించడం, ప్రతిపక్షాలను బెదిరించడం ఇవే వారి అసలు త్రిముఖ వ్యూహాలన్నారు. ప్రతీ మూడేళ్లకోసారి పసుపు ధర పెరుగుతుందని, అందులో ఎంపీ అర్వింద్ గొప్పతనం ఏమీ లేదని కవిత అన్నారని, మరి కవిత ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు పసుపు ధర ఎందుకు పెరగలేదన్నారు. కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పసుపు రైతుల కొరకు వేల్పూర్ లో స్పైసెస్ పార్క్ కొరకు 42 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినపుడు, కనీసం ఒక వ్యవసాయాధార పరిశ్రమ కూడా ఎందుకు తేలేకపోయారనని ప్రశ్నించారు. కేవలం మీ కమీషన్లకు భయబడే పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. వారి ఆధిపత్యంలో, అధికార వ్యామోహంతో ప్రపంచానికి యోగా నేర్పిన రాందేవ్ బాబాని కూడా భయపెట్టిన చరిత్ర కవితదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు శుద్ధి కర్మాగారాలు పెట్టాలంటే అక్కడున్న అప్పటి ఎంపీ కవితకు ఆత్మశుద్ధి కావాలని రాందేవ్ బాబా తన శిష్యులతో అన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పసుపు రైతుల గురించి పలువురిని కలిశానని కవిత గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ పసుపు బోర్డు సాధించిన తమ నాయకుడు ఏనాడు కూడా తన గొప్పదనం అని పేర్కొనలేదని అన్నారు. పసుపు రైతుల కొరకు కవిత కనీసం సుతిలి, దబ్బనం కూడా ఇవ్వలేదని, కానీ తమ నాయకుడు మాత్రం వందల సంఖ్యలో బాయిలర్లు, పాలిషర్లు, వేల సంఖ్యలో టార్పాలిన్ షీట్లు అందించారన్నారు. తాను పోరాటం చేస్తున్నప్పుడు అరవింద్ కు రాజకీయాలు కూడా తెలియవని కవిత అంటున్నారని, కేసీఆర్ కు రాజకీయ జీవితం ఇచ్చిన ధర్మపురి శ్రీనివాస్ కుమారుడైన అరవింద్ కు రాజకీయాలు తెలియవా అని ప్రశ్నిస్తూ కవిత చేసే వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఇకపోతే ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని, 10 సంవత్సరాల టి(బీ)ఆర్ఎస్ నాయకులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా..? అని అంటూనే ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మీ తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ప్రవళిక, మెట్టు విజయ్, సుక్క మధు, ఎర్రం సుధీర్, ఇందిరా, వనిత, బైకాన్ సుధా, సుమిత్ర, ఆకుల హేమలత, సాయి వర్ధన్, బూరుగుపల్లి మల్లేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోతే కాలేజీలు నడపలేం

### కలెక్టర్ తో కళాశాల యాజమాన్యాల మొర

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను విడుదల చెయ్యకపోతే కాలేజీల నిర్వహణ తమతో కాదని కళాశాలల యాజమాన్యాలు కలెక్టర్ తో మొర పెట్టుకున్నాయి. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా జాప్యం చెయ్యడం న్యాయం కాదని అన్నారు. గత సంవత్సర కాలం నుంచి సిబ్బంది జీతభత్యాలు కూడ చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడ చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకు వెళ్లారని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, సూర్యప్రకాష్, నరాల సుధాకర్, శ్రీనివాస్, అరుణ్, రమణ, నవీన్, రవి పటేల్, షేక్ రషీద్, గంగాధర్ రాజేందర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ఫోటోలను మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ జాగృతి మహిళా విభాగం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పసుపు బోర్డు విషయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోటోలను మార్ఫింగ్ చేసి Xఅనే సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన AravindAnnaArmy అనే హ్యాండిల్ తో పాటు దీని వెనక ఉన్న వాళ్లపై కేసు నమోదు చేయాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఒక రాజకీయ పార్టీ సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తుండడమే కాకుండా ఫోటోను మార్ఫింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో జాగృతి నాయకులు వాసగొని శోభ గౌడ్, బండారి లావణ్య, స్వప్న రెడ్డి, సింగిరెడ్డి విమల రెడ్డి, శ్రీలత, మహేశ్వరి, రత్న, పెంటమ్మ, తదితరులు ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి శకటాలను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రాధాన్యతను చాటేలా శకటాలను ప్రదర్శించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి



ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 22వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఆమోదం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని మున్సిపల్ లో సోమవారం చైర్మన్ తూము పద్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 27 అంశాలకు ఆమోదం తెలిపారు. తాగు నీటి పైపు లైన్ల మరమత్తు లు, నీటి శుద్ధికి అవసరమైన క్లోరినేషన్ కొనుగోలుకు అవసరమైన నిధులు మంజూరుకు మున్సి పల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. మున్సిపల్ పాలక మండలికి ఇది చివరి సమావేశం. ఈ సమావేశం లో కౌన్సిలర్లు, కమిషనర్ వెంకట నారాయణ,అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తిని సోమవారం న్యాయస్థానంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా ఒక రోజు జైలు శిక్ష ,బోధన్ పట్టణంలోని బైపాస్ ప్రధాన రహదారి ప్రక్కన బహిరంగ ప్రదేశంలో మద్యం జీవిస్తు పట్టుబడిన ఐదుగురికి కమ్యూనిటీ సర్వీస్ లో భాగంగా కోర్టు ఆవరణను శుభ్రం చేసే విధంగా తీర్పు వెల్లడించారని సీఐ తెలిపారు.మద్యం త్రాగుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

TIMES OF VARTHA (21-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/21/2025 6:06 AM Page 3



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే విద్యారంగాన్ని పటిష్టం చేస్తున్నాం

**నియామకాలు, పదోన్నతులు, బదిలీలు సైతం ఊహించని రీతిలో చేసాం**

**పెండింగ్ బిల్లుల విడుదల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



గత ప్రభుత్వాలతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ విద్యా వ్యవస్థను మరింత పటిష్టంగా చేస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శ్రీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రకటించిన జిల్లా స్థాయి 11 మంది ఉపాధ్యాయులకు, రాష్ట్రస్థాయి అవార్డు పొందిన ముగ్గురు ఉపాధ్యాయులకు 5 సెప్టెంబర్ కుండపోత వర్షాల కారణంగా వాయిదా పడిన గురుపూజోత్సవ కార్యక్రమం సోమవారం ఖలీల్ బాడీలోని న్యూ అంబేద్కర్ భవన్ లో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, విశిష్ట అతిథులుగా కూర రగుత్తం రెడ్డి శాసన మండల సభ్యులు, గౌరవ అతిథులుగా విచ్చేసిన నూడా చైర్మన్ కేశవ వేణు, దండు నీతూ కిరణ్ నగర మేయర్, గడుగు గంగాధర్, మునిపల్లి సాయి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభ ఉపన్యాసంలో జిల్లాలో జరుగుతున్న విద్యాశాఖ సంబంధించిన విషయాలు వివరించారు. ఉపాధ్యాయులకు నిజాంబాద్ జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం పొందే విధంగా అన్ని రంగాలలో కృషి చేయాలని కోరినారు. గౌరవ శాసనసభ్యులకు, శాసన మండల సభ్యులకు జిల్లా విద్యాశాఖకు అండదండలు అందించాలని సభాముఖంగా కోరినారు. తదుపరి నగర మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల స్థానము సమాజంలో ఉన్నతంగా ఉంటుందని, మీరే దేశ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులే తీసుకోవాలని సభాముఖంగా కోరినారు. గౌరవ అతిథులు కేశవ వేణు నుడా చైర్మన్, గడుగు గంగాధర్ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు మంచి సందేశాన్ని ఇచ్చారు. శాసన మం డల సభ్యుడు కూర రగోతం రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడుతూ కొన్ని సూచనలు ఉపాధ్యాయులకు, గౌరవ శాసనసభ్యులకు తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చి నుంచి విద్యపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుం దని, ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడానికి నియోజకవర్గ స్థాయిలో 3000 విద్యార్థులు ఉన్నతమైన విద్యలభ్యసించ డానికి మోడల్ కాన్సెప్ట్ స్కూల్స్ తీసుకురావడం జరిగింద న్నారు. ప్రస్తుతమున్న పాఠశాలను మెరుగైన సౌకర్యాలు కల్పి స్తూ బడుగు బలహీనవర్గా విద్యార్థులకు ఉన్నతమైన ఉత్తమ మైన బోధనలు చేయడానికి తగిన సౌకర్యాలు పాఠశాలలో కల్పిస్తామని, ఉపాధ్యాయుల సమస్యలు ఇప్పటికే ప్రతి మండలంలో విద్యాశాఖ అధికారిని నియమించామని, ప్రమో షన్స్, ట్రాన్స్ఫర్స్ కల్పించామన్నారు. అంతేకాకుండా డీఎస్సీ ద్వారా 11 వేల మంది నూతన ఉపాధ్యాయులను నియమిం చడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయులకు సంబంధిం చిన పెండింగ్ బిల్లులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మరో పరిష్కరిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వివిధ సంఘాల బాధ్యులు అవార్డు పొందిన ఉపాధ్యా యుల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 38 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై 60 మంది...

**ముప్కాల్‌లో ఘనంగా 1987 - 88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పదవ తరగతి విద్యార్థి దశను పూర్తి చేసుకుని 38 సంవత్సరాల తర్వాత ఆ ఆపూర్వ విద్యా ర్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడ చదువుకున్న వారంతా ఆయా ప్రాంతాలలో కుటుంబాలతో, వృత్తి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఇందులో భాగంగా ముప్కాల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మణికంఠ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కే. గంగాధర్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ముప్కల్‌లో గల కబడ్డీ ఇండోర్ స్టేడియం సందర్శించారు. ఆ తర్వాత మణికంఠ ఫంక్షన్ హాల్‌లో అప్పటి గురువులైన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఉమామ హేశ్వర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీనివాస రెడ్డి, తిరుపతి రెడ్డి, అటెండర్ గంగారం లను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డిని పూర్వ విద్యార్థులు ఆత్మీయం గా సన్మానించారు. 38 సంవత్సరాల తర్వాత కలయిక వారిలో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో కబడ్డీ సాంగ్స్, డాన్స్ ప్రోగ్రాం నిర్వహించుకున్నారు. 60 మంది కలయిక చాలా ఆనందాలతో గురువులను పూలు వెదజల్లతో వేదిక పైకి ఆహ్వానించారు. తదనంతరం ముగింపులో విందు భోజనం ఏర్పాటు చేసుకుని కలిసి పాల్గొన్నారు .

# రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డు

**అవార్డులు ప్రధానం చేసిన డిప్యూటీ గవర్నర్ అసిస్టెంట్ గవర్నర్ ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆద్వర్యంలో ఒకేషనల్ ఎక్స్ లెన్సీ అవార్డులను ప్రధానం చేశారు. నిజామాబాదు నగరంలోని ఒక హొటల్ లో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా నిజామాబాద్ పాలిటెక్నిక్ మైదానంలో పచ్చదనం పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న రిటైర్డ్ మిలిటరీమెన్ అశోక్, ఆవులు, పక్షులకు నీరు, ఆహారాన్ని అందజేస్తున్న పాత్రికేయుడు సిరిగాద ప్రసాద్, అంధుల కోసం ప్రత్యేకంగా కళ్లద్దాలు తయారు చేసిన ఆదిలాబాదుకు చెందిన రవికిరణ్ లను రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞానప్రకాష్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞానప్రకాష్, డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, కార్యదర్శి గౌరీశంకర్, క్లబ్ సభ్యులు రంజిత్ సింగ్ ఠాకూర్, తాటిపాముల సూర్య ప్రకాష్, పాకాల నరసింహారావు, చంద్రశేఖర్, గిరీష్, సుజన్ రెడ్డి, రాంప్రసాద్, డాక్టర్ కులకర్ణి వెంకట రమణ పాల్గొన్నారు.

# స్వర్గధామ రథం అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన మిద్దె సందీప్ తన నానమ్మ తాతలు మిద్దె గురమ్మ, లింగన్నల జ్ఞాపకార్థం గ్రామానికి స్వర్గధామ రథం అందజేశారు.వృత్తిరీత్యా లండన్ గాలో స్థిరపడగా సందీప్ రూ.రెండు లక్షల వ్యయంతో స్వర్గధామ రథంను తయారుచేయించి సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామపంచాయతీకి అప్పగించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామానికి స్వర్గదామ రథాన్ని అందించిన సందీప్ కు సేవా నిరతిని చాటే అలాంటి ఆలోచనలు ఉండడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఉన్న యువత ఎదో విధంగా ప్రజల కష్టాల్లో పాలుపంచుకొంటున్నారని అన్నారు. పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా చేయూత అందించడమే కాకుండా నిత్యవసర సరుకులు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ ఇలాంటి యువతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం స్వర్గదామ రథాన్ని అందజేసిన సందీప్ ను అతని తండ్రి జాన్కంపేట సొసైటీ అధ్యక్షుడు మిద్దె నరేందర్ లను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేందాస్,మాజి సర్పంచ్ విజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్, మాజీ ఎంపీటీసీ మందసంజీవ్, విజయ్ గౌడ్, పోతన్న, లక్ష్మణ్, జహీర్, తదితరులు ఉన్నారు.



# రాజ్యాంగంపై 26న తెలంగాణ జాగృతి సెమినార్

**కీలకోపన్యాసం చేయనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26 తేదీన తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో "గణతంత్ర భారత్ - జాగ్రత్త భారత్" పేరిట హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సెమినార్ నిర్వహించనుంది. ఈ సెమినార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం, సవాళ్లు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, మహిళా సాధికారత, మైనారిటీలు, బలహీన వర్గాలు, కులగణన వంటి మొత్తం 16 అంశాలపై ఈ సెమినార్ లో చర్చించనున్నారు. భారత రాజ్యాంగం అమలు జరిగిన నాటి నుంచి నేటి వరకు దాని స్ఫూర్తిని అనుసరించి ప్రజలకు దక్కవలసిన హక్కులు ఎంత మేరకు దక్కాయన్న చర్చ జరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అభిప్రాయపడింది. రాజ్యాంగం పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన ఏర్పడాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

రాజ్యాంగ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని పాలకులు అది ప్రతిపాదించిన హక్కులను పౌరులకు దక్కేలా కృషి చేయాలని కోరింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఫలాలను మరింత విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలకు దక్కేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని, కాబట్టి ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో నవీన్ ఆచారి, చరణ్ పసుల, శ్రీకాంత్ గౌడ్, లింగం, డాక్టర్ సత్య, వసుమతి, కృష్ణ కిషోర్, శ్రీనివాస్ గౌడ్, మాడ హరీష్ రెడ్డి, జన్ను రాజు, అశోక్ యాదవ్, గాజుల అరుణ్ పాల్గొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు అందేలా చూడాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం అందాపూర్ గ్రామ బీజేపీ నాయకులు సోమావారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మెహతో , తహసిల్దార్ విట్టల్ లను కలిసి వినతి పత్రం అందించారు. అందాపూర్ గ్రామంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు సుమారు మూడు వందలకు పైన ఉన్నారని కేవలం 68 మందికి మాత్రమే రేషన్ కార్డు జాబితాలో పేర్లు వచ్చాయని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్ మాట్లాడుతు.. గత కొన్ని సంవత్సరాలనుండి రేషన్ కార్డులు రాక ప్రజలు బాగ ఇబ్బంది పడుతున్నారని, కేవలం బియ్యం కొరకే కాకుండా కల్యాణ లక్ష్మి, విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఆదాయం సర్టిఫికెట్ ల కొరకు, ఆరోగ్య శ్రీ కొరకు, ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు అవసరం కావడంతో రేషన్ కార్డు లేని వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్హులై ఉండి రేషన్ కార్డులు లేక నిరుపేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్,శక్తి కేంద్రం ఇంచార్జి నమిల్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, నమిల్ల లింగం, ఉప్పరి శివ, బీజేపీ నాయకులు, నిరడి బాబురావు, నమిల్ల సాయి, అరె పవన్, సిర్ప ప్రశాంత్, మల్లెపూల సాయి, గాండ్ల రాజేశ్వర్ తదితరులన్నారు.

# ఆలయంలో దుకాణ సముదాయాలకు వేలం పాట...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని జాతర నిర్వహించబడుతుందని, వచ్చేనెల ఫిబ్రవరి 5నుండి జరిగే జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద సైకిల్ స్టాండ్ నిర్వాహనకు, కొబ్బరికాయలు,లడ్డు ప్రసాదం విక్రయానికి సోమవారం వేలంపాట నిర్వహించారు.దుకాణ సముదాయాల వేలం పాటలో కొబ్బరికాయల,పూజసామాగ్రి దుకాణం కొరకు 43500 రూపాయలకు గంగాధర్ దక్కించుకున్నారు. లడ్డు,పులిహొర ప్రసాదం కొరకు 40వేలకు పిట్లవినయ్ కుమార్ అలాగే సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు 7100 రూపాయలకు బోయిడి ఉపేంద్రలు వేలంపాటలో దక్కించుకున్నారు.ఈవేలం పాట కార్యక్రమంలో ఇంచార్జి ఏసీ శ్రీరాం రవీందర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల,కార్యనిర్వణ అధికారి గింజుపల్లి వేణు,జూనియర్ అసిస్టెంట్ ఆసది సుమన్,రఘు, నాయకులు రాధాకిషన్ గౌడ్,విజయకుమార్ గౌడ్, కిషోర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పెంటింగ్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రీన్ వరల్డ్ పెంటింగ్ కాంపిటేషన్ లో ఆర్మూర్ నారారుణ విద్యార్థులు జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో తమ అత్యున్నత ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ రజనీ కుమారి తెలిపారు. తొమ్మిదవ తరగతికి చెందిన వి. అస్మి, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతితో పాటు 2000 రూపాయల నగదు బహమతి, ఏ. రిషిక రాష్ట్రస్థాయిలో నలుగవ బహుమతితో, జాతీయ స్థాయిలో రెండవ బహుమతి తోపాటు రూ.4వేల నగదు గెల్చుకొన్నారు అని తెలిపారు. నారాయణ విద్యార్థులు చదువుతోపాటు అన్నీ రంగాలలో ముందుంటారని, తెలంగాణ రాష్ట్ర జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎమ్ రమణ రెడ్డి, ఏజీమ్ శివాజీ పాటిల్ , కోఆర్డినేటర్ నరేష్, డీన్ సందీప్ విద్యార్థులను అభినందించారు.




# అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోల్ల సాయిలు ప్రధాన కార్యదర్శి మన్నె అనిల్ కుమార్ సభ్యులు సోమవారం పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహా దారు) మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. భారత రాజ్యాంగం రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. ఈ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దశ దిశను నిర్దేశించడం జరిగింది కావున మన గ్రామంలోని పాఠశాలలో, వీధులలో, వివిధ కార్యాలయాలవద్ద గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఒక్క జెండా ఆవిష్కరణ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి వేడుకలను జరపాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కిప్రాధాన్యతను ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందనితెలిపారు.ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోల్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి మన్నె అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు దంతుల రాజకుమార్, గుజ్జరి రజినీకాంత్ , జామా మస్జిద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
21-01-2025


# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి.. టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్

## పాఠశాలల్లో భోజన విరామ సమయాల్లో నిరసన ప్రదర్శనలు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 డిసెంబర్ 21 సాయంత్రం బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కె రాములు మోకాలు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే కారణంతో డిసెంబర్ 23(సోమవారం) ఉదయం 11 గంటల సమయంలో పాఠశాలతో ఏమాత్రం సంబంధం లేని భక్తుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులు సుమారు 50మంది (కొందరు అయ్యప్ప మాల ధారులు, మరి కొందరు ఇతరులు) చొరబడి గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు కంబాలపల్లి రాములు పై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించడంతో పాటు విచక్షణ రహితంగా కొట్టారు. వేసుకున్న బట్టలు చింపి వేశారు. 8వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించి అవమానించారు. ప్రధానోపాధ్యా యుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యాలయంలో ఉన్న పర్నిచర్ ధ్వంసం చేశారు. అదేరోజు ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, దాడి చేసినవారు బెదిరించి పిర్యాదు వాపసు తీసుకునేటట్లు చేశారు. తదుపరి ప్రధానో పాధ్యాయుడు రాములు తనకు జరిగిన అవమానాన్ని సహించ లేక ధైర్యం కూడగట్టుకుని తిరిగి డిసెంబర్ 29న పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదు. లోగడ నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో సైతం మతం ముసుగులో కొందరు అరాచకవాదులు మల్లికార్జున్ అనే ఉపాధ్యాయునిపై ఇదే విధంగా దాడి చేసి అవమానించారు. ఇటువంటి సంఘటనలు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పాఠశాల్లో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తున్నాయి. కనుక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. తుక్కుగూడ ఘటనకు నిరసనగా సోమవారం (20.01.2025) చింతకాని మండల అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో, మండలంలోని అన్ని పాఠశాలలో పాతర్లపాడు, నాగులవంచ, చిన్న మండవ ,వందనం, ప్రొద్దుటూరు, నరసింహాపురం, తిమ్మినేనిపాలెం, నామవరం, పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో చింతకాని మండల టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి ఆడిటర్, కమిటీ సభ్యులు , ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు అందరూ నిరసన ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది.

# పులిపిల్ల కోసం ఫారెస్ట్ అధికారుల తనిఖీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో ఆదివారం పొలంపనులకు వెళ్లిన భాపునగర్ గ్రామానికి చెందిన రైతులకు పులి పిల్ల కనిపించిందని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు ప్రవీణ్ రెడ్డిలు,తలారి నవీన్ లు ఆ ప్రాంతంలో నిఘా పెట్టారు. సోమవారం ఆప్రాంతాన్ని గాలింపు చర్యలు చేపట్టగా ఎలాంటి ఆనవాళ్లు కనబడలేదని వారు తెలిపారు.సదరు యువకులు చూసిన ఆ జంతువు పులిపిల్ల కాదని, జంగపిల్లి అయి ఉండవచన్నారు.ఏది ఏమైనా వారం రోజుల పాటు ఆ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల నిఘా ఉంటుందని అటుగా వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్ సూచించారు.

# ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్ష ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం వర్ని చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయం ముందు చేపట్టిన ఈ నిరాహార దీక్షలో భాగంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2016లో ఉద్యమం చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తమను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి 2017 సంవత్సరంలో విలీనం చేస్తూ ఆర్డర్ ఇచ్చారన్నారు. ఈ విషయంపై 2018 సంవత్సరంలో కోర్టును ఆశ్రయించగా కాంట్రాక్ట్ కార్మికులను ఇండస్ట్రియల్ డిస్టిబ్యూట్ ఆక్ట్ ప్రకారం పర్మినెంట్ చేసుకునే వెసులు బాటు విద్యుత్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వానికి కల్పిస్తూ తీర్పు వెల్లడించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల లెక్కలలో అసెంబ్లీలో సైతం విద్యుత్ సంస్థలో 23, 667 మందిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్టు వివరించారు. అయితే విద్యుత్ సంస్థ యాజమాన్యం పూర్తిస్థాయిలో పర్మినెంట్ చేయకుండా మొదటి ఆర్డర్ రద్దు చేసి కొత్తగా ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ తెరపైకి తెచ్చి తమను పర్మనెంట్ చేయకుండా నేరుగా వేతనాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా తమను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. తెలంగాణ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ సుజాయత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు గంగాధర్, రవి కిరణ్, అశోక్, యెన్నం థామస్, నరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల్లో నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రంగారెడ్డి జిల్లా తొక్కుగూడ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాములుపై కొందరు వ్యక్తులు పాఠశాలకు వచ్చి విచక్షణ రహితంగా దాడికి పాల్పడడాన్ని ఎడపల్లి మండల ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిచాయి. ప్రధానోపాధ్యాయులు రాములు పైదాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈమేరకు ఎడపల్లి మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ... పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడి చేత విద్యార్థి కాళ్లు మొక్కించడం అనేది సభ్య సమాజం తలదించుకొని, సిగ్గుపడే చర్యగా ఉన్నదన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాములు చదివిస్తున్న క్రమంలో అనుకోకుండా స్వామి మాల వేసుకొని ఉన్న విద్యార్థికి మోకాలు తగలడం జరిగిందని దీంతో బయట వ్యక్తులు గుంపుగా పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుని పైన విచక్షణ రహితంగా దాడి చేయడం,అడ్డు వచ్చిన సహోపాధ్యాయులను దేహశుద్ధి చేస్తామని బెదిరించారన్నారు. ఇలాంటి ఘటనలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు హేతుబద్ధంగా, శాస్త్రీయ పద్ధతులలో పాఠాలు చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసేవిధంగా విద్యార్థులందరి ముందు ప్రధానోపాధ్యాయిని పైన భౌతిక దాడులకు పాల్పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నప్పటికీ నేటి వరకు జిల్లా విద్యాధికారులు గాని, రాష్ట్ర విద్యాధికారులు గాని బహిరంగ విచారణ జరపకపోవడం పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు రక్షణగా చర్యలు తీసుకోకపోవడం అనేది సరైనది కాదని, ఇది ప్రధానోపాధ్యాయుడు రాములు పై జరిగిన దాడి మాత్రమే కాదని యావత్ ఉపాధ్యాయ లోకం మీద జరిగిన దాడిగా భావిస్తూ, ఈ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసనలు తెలియజేశామన్నారు.

# జక్కుల చిత్రపటానికి నివాళుల అర్పించిన మడిపల్లి భాస్కర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సీతంపేట గ్రామానికి చెందిన జక్కుల నర్సయ్య ఇటీవల మరణించారు .వారి దిశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు .కార్యక్రమంలో చింతకాని మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు,సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు, సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపెల్లి బసవయ్య, ఎస్సీ సెల్ నాయకులు మేడ వెంకట్రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగుల చిన్న బిచ్చం, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చిన ఎమ్మార్పీఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల ఎంఆర్పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై తక్షణ చర్యలు తీసుకోవాలని పిటీషన్ఇవ్వటం జరిగింది. పసుల రామ్మూర్తి అనే మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మా అభినవ అంబేద్కర్ అయినటువంటి కృష్ణ మాదిగపై తన అనుచర గణాన్ని రెచ్చగొట్టే విధంగా అసాంఘిక శక్తుల్ని ఉసిగొలిపే విధంగా కృష్ణమాదిగా కొట్టి చంపండి అంటూ ఇచ్చిన స్టేట్మెంట్పై తక్షణమే చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని చింతకాని పోలీస్ స్టేషన్లో కేసు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ, మండల అధికార ప్రతినిధి చాట రాజేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు గద్దల అనిల్ మాదిగ తదితరులు

# ప్రభుత్వ పథకాల సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశలత



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అర్హులైన లబ్ధిదారులకు అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు రైతు భరోసా పై అధికారులు ముమ్మరంగా మండలంలో అన్ని గ్రామాల్లో ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా సోమవారం ముష్టికుంట్ల, చోప్పకట్లపాలెం గ్రామంలో జరుగుతున్నటువంటి సర్వేను జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పరిశీలించారు, గ్రామాల్లో జరుగుతున్నటువంటి సర్వేలో ఎలాంటి అవకతవకులు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని అధికారులు తగుసూచనలు చేశారు ఈ కార్యక్రమంలో, మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రజా పాలన గ్రామసభలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు 21 తేదీ నుండి 24వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు.

# భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ సేవలకు నగదు వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిషత్ కార్యాలయము లో గ్రామపంచాయతీ విభాగము నందు నిధుల సమస్యతో ఇంటర్నెట్ సౌకర్యము లేక ఇబ్బంది పడుతున్నందున భాగం ఫౌండేషన్ అధ్యక్షులు భాగం రాకేష్ వారి ఫౌండేషన్ నుంచి పదకొండు వేల రూపాయలు నగదు ను ఒక సంవత్సరం పాటు ఇంటర్నెట్ సేవలు కొరకు నిధులు సమకూర్చి వితరణగా సోమవారం ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎంపీవో వి . వి ఎస్ శాస్త్రి లకు అందజేశారు. నగదును అందించిన రాకేష్ ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిర్దావర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ నూతన కమిటీ ఎన్నిక..

## రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షలకు పెంచాలి

## ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ వృత్తిని కొనసాగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లో పనిచేస్తున్న వారందరూ తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్రమాద భీమా (ఇన్సూరెన్స్) ను కట్టుకోని కుటుంబానికి భరోసా కల్పించాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల సంఘం రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా లేబర్ ఆఫీసర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ నెంబర్ బి/307/2025 కేటాయించారు. సంఘం నూతనంగా రిజిస్ట్రేషన్ ఆయన సందర్భంగా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా షేక్ ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా దిబ్బెందుల బాబురావు, జనరల్ సెక్రెటరీగా మన్నెం వీరేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా షేక్ హైమత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఆబిద్, ట్రెజరర్ గా షేక్ నజీర్, జాయింట్ ట్రెజరర్ గా షేక్ హబీబ్, కోర్ కమిటీ మెంబెర్ గా షేక్ షావలి, గౌరవ సలహాదారుడిగా పిట్టల రామ్, లక్ష్మణ్, కాకాటి లక్ష్మణ్, శ్రీను, భదావత్ రమేష్, చారి లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలక్ట్రిషన్ వర్క్ అంటే ప్రమాదంతో కూడుకున్న పని అని. ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటిస్తూ తమ వృత్తి ధర్మాన్ని కొనసాగించాలన్నారు అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రమాద బీమా రూ 10 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. సోమవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్పీల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు, ఇతరత్రా అంశాలపై నిర్వహించనున్న గ్రామసభల విజయవంతం పై సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు, అందజేశారు . గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్పీలు, తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
21-01-2025


## అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు .బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్, రుద్రూర్, గ్రామాలలోచేపడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను సోమవారం తనిఖీ చేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోపాటు చందూరు ఎంపీడీవో నీలావతి, తాసిల్దార్ శాంతా ,అధికారులు ,తదితరులున్నారు.

# పోడు నరికితే కఠిన చర్యలు

**ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు**

**చంద్రుగొండలో కందకం పనులను ప్రారంభించిన అధికారులు**

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**
చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ పోకలగూడెం బీట్ పరిధిలో ఉన్న అటమీ భూముల్లో అటవీశాఖ అధికారులు సోమవారం కందకం (ట్రంచ్) తీస్తుండగా పోడు సాగుదారులు వచ్చి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వం తమకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు జారీ చేసిందని. ఆ భూముల్లో అడవి శాఖ అధికారులు కందకం తీస్తున్నారని అధికారులపై వివాదానికి దిగారు. ఎవరి భూముల్లోకి తాము రావట్లేదని. తమ అటవీశాఖ భూములను రక్షించుకునేందుకు కందకం తీస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ డివిజన్ అధికారి (ఎఫ్డిఓ) కోటేశ్వరరావు చెప్పారు. అడవులను రక్షించేందుకు తాము తీసుకున్న నిర్ణయాలను కాదనటం సరికాదన్నారు. అలాగే అనుమతి లేకుండా అడవుల్లోకి ప్రవేశించరాదన్నారు. అక్రమంగా కొత్తగా పోడు నరికితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొద్దిసేపు చంద్రుగొండ రేంజర్ ఎల్లయ్య కు పోడు సాగుదారుల మధ్య వివాదం జరిగింది. ఎఫ్డిఓ కోటేశ్వరరావు పోడు సాగుదారులకు అవగాహన కల్పించి వారిని పంపించారు. అనంతరం కందకం



పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, జూలూరుపాడు రేంజర్ ప్రసాదరావు, కొత్తగూడెం రేంజర్ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై శివరామకృష్ణ, రామవరం రేంజ్ సిబ్బందితో పాటు పలు రేంజ్ పరిధిలో ఉన్న సిబ్బంది పోలీసులు, హాజరయ్యారు.

## గ్రామ కార్యదర్శిని అభినందించిన డిపిఓ.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
ప్రభుత్వ పథకాలైన గృహ నిర్మాణం, రైతు భరోసా, రేషన్ కార్డులు మొదలగు మొదలగు అంశాలలో లబ్ధిదారులను ఎంపిక చేయుటకు నిర్వహించే సర్వేను ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పూర్తి చేసిన నాగులవంచ గ్రామపంచాయతీ కార్యదర్శి బి.చిరంజీవి ని డిపిఓ ఆశాలత అభినందించారు .సర్వే కి సంబంధించి పలు సూచనలను, సలహాలను గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఆమె గ్రామ గ్రామపంచాయతీ సిబ్బంది తురక వెంకటేశ్వర్లు, మంద రాజ్కుమార్,మార్కపుడి రాంబాబు, కందిమల్ల బుచ్చిబాబు,పడిశాల గోపి, షేక్ భాషాసాహెబ్,భహాటం ఫణిరాజు, దేశబోయిన కొండలు,కంభం పద్మ, వోర్సు పుష్ప,పడిశాల యశోద, రాళ్ళబండి వెంకట నాగ సురేందర్ రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మురికీపూడి నాగరాజు కూడా ఈ సందర్భంగా అభినందించారు.

## నేడే నాగులవంచలో గ్రామసభ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల జాబితా, కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు సంబంధించి ఉదయం 9 గంటలకు గ్రామ సభ జరుగుతుందని గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయ రాజు ,గ్రామ కార్యదర్శి బి చిరంజీవి తెలిపారు.

## కొదుమూరులో రాష్ట్ర రైతు సంఘం మహాసభ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**




చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ మహాసభలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు. కార్యక్రమంలో జమ్మల జితేందర్ రెడ్డి ,పావులూరి మల్లికార్జున రావు ,దోసరి గోపాల్ రావు , కూచిపూడి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు .

## కాటేపల్లిలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ డివిజన్ పరిధిలోని పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో "కాటేపల్లి ప్రీమియర్ లీగ్ "ఆధ్వర్యంలో సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు.12 రోజులు జరిగిన ఈ టోర్నమెంట్ లో వివిధ గ్రామాలనుండి 52 జట్టులు పాల్గొన్నాయి. ఈ పోటీలలో సంగోజీపేట్ గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానం లో నిలిచింది.వీరికి 22వేల 222రూపాయలు ప్రైజ్ మనీ ,కప్ నునిర్వాహకులుఅందజేశారు.అలాగే కాటేపల్లి గ్రామానికి చెందిన జట్టురెండవస్థానంలోనిలిచింది.ఈ జట్టుకు ద్వితీయ బహుమతి గా 11వేల 111రూపాయలు ప్రైజ్ మనీ,కప్ ను నిర్వాహకులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ ద సిరీస్ గా బర్దావల్ కిషన్ నిలిచారు.ఈయనకు నిర్వాహకులు కప్ ను అందించి అభినందించారు. కాటేపల్లి ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు కాటే పల్లి గ్రామస్తులు పెద్ద యెత్తున సహకరించారు.12 రోజుల పాటు ప్రతి జట్టుకు మల్లప్ప పటేల్ స్నాక్స్ అందించారు. పనుగంటి బస్వరాజ్ మినరల్ వాటర్ అందించారు.రామాగౌడ్ ఆటగాళ్లకు జర్సిలు ఇప్పించారు. చివరిరోజు కొందరు దాతలు భోజన వసతికల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు,యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాగ్ వాన్ నూతన కమిటీ ప్రతినిధులను సన్మానించిన మాజీ ఎంపీపీ మహమ్మద్ ఏ జాజ్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణ బగ్బాన్ కమిటీ నూతన అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన మహమ్మద్ కాజీం ని, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఫాజిల్ ని సోమవారం శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎం.పి.పి. సీనియర్ నాయకులూ మొహమ్మద్ ఎజాజ్. ఈ కార్యక్రమంలో 3 వార్డ్ యువ నాయకులు ఎం. ఎ. హకీమ్, 17 వార్డ్ యువ నాయకులు రఫీక్ మోయిన్, సయ్యద్ ఇలియాస్ అలీ, బాగ్బాన్ కమ్యూనిటీ పెద్దలు మౌలానా, ఇస్మాయిల్, హమీద్, కమిటీ మెంబెర్స్ ,పాల్గొన్నారు.




## మహా కుంభమేళాలో నేటి నుండి భగవత్ కథ పురాణ ప్రవచనం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మహా కుంభమేళలో బాన్సువాడ దండి సుదర్శన పీఠాధిపతి దండి స్వామిజీ ఆధ్వర్యంలో ప్రయాగరాజ్ కుంభమేళా లో నిర్వహించబడుతున్న ఆశ్రమంలో సోమవారం నుండి ఏడు రోజుల పర్యంతం భగవత్ కథ పురాణ ప్రవచనం. భాగవత పారాయణం నిర్వహించడం జరుగునని దండి స్వామిజీ తెలిపారు. ఈ శుభసందర్భంగా తదితర కార్యక్రమలతో పాటు అన్నప్రసాద వితరణ,సాయంకాలం భజనకాలక్షేపం, మహామంగళహారతి, మంత్రపుష్పం తీర్థప్రసాద్ వితరణ, అలాగే గంగా పూజ చేసి కలిసాలని తీసుకురావడం జరిగిందని స్వామిజీ పేర్కొన్నారు. మహారాష్ట్రర్వాదం ధర్మో రక్షతి రక్షిత అనే నానుడి తో స్వామిజీ భక్తుల మనోవాంఛ ఫలసిద్ధి, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

## నేటి నుండి కట్టుడు పళ్ళ సెట్‌ను ఉచితంగా అందజేయనున్న రుక్మిణి డెంటల్ ఆసుపత్రి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలో గల రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో పళ్ళు లేని నిరుపేదలకు కట్టుడు పళ్ళ సెట్ ను ఉచితంగా అందజే యనున్నట్లు రుక్మిణి దంత వైద్యశాల యజమాని డాక్టర్ అచ్చుగట్ల జీవన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత వైద్యశాల ప్రారంభించి 15 సంవత్సరాలు పూర్తవడం తో పాటు తన తండ్రి గారైన కీ.శే.అచ్చుగట్ల మారుతి జ్ఞాపకార్థం పళ్ళు లేని నిరుపేదలకు ఉచితంగా కట్టుడు పళ్ళ సెట్ అందజేస్తామని అన్నారు. ఈ ఉచిత కార్యక్రమం జనవరి 20 వ తేదీ నుండి మే 13 తేదీ వరకు కొనసాగుతుందని ఈ తేది ల మధ్యలో ఎంపిక చేసిన 15 మంది నిరుపేదలకు మాత్రమే పళ్ళ సెట్ అందించనున్నట్లు తెలిపారు.

## కోనాపూర్ గ్రామ మాల మహానాడు గ్రామ కమిటీ కార్యవర్గం ఎన్నిక



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ గ్రామంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గ్రామ మాల మహానాడు అధ్యక్షులుగా బేగరి పాపయ్య,ఉపాధ్యక్షులుగా గైని చిన్నసాయిలు,ప్రధానకార్యదర్శిగా గైని రాములు, క్యాషియర్ గాబేగరి వినోద్ఆర్టీసీ, సలహాదారుగా గైని లింగం,కార్యవర్గ సభ్యుడుగాబేగరి రాములులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కార్యదర్శుల కమిటీ ని బాన్సువాడ డివిజన్అల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్సంఘరాష్ట్రఉపాధ్యక్షులు బంగారు మైసయ్య,బాన్సువాడ మార్కెట్కమిటీ మాజీ చైర్మన్నేర్రె నర్సింలు,ఆల్ఇండియాఅంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు మాదరి శివయ్య ,మాజీ వార్డ్ సభ్యులు మన్నె నాగభూషణం, మాల మహానాడు నాయకులు దాదేకర్ సురేష్ , కోనాపూర్ కుల సంఘం పెద్దలు సురేష్,పోచయ్య, గంగారాం,అనిల్,సంతోష్ ,పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై అయ్యప్ప భక్తులు గత సంవత్సరం డిసెంబర్ నెలలో దాడి చేశారు. అందుకు నిరసనగా సోమవారం బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు బృందం మధ్యాహ్న సమయంలో సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

## సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

**-టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**-మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**





సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం అని మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో మాజీ స్పీకర్, శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కోలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివబాలాజీ లు ఆవిష్కరించారు.అందాల నటుడు శోభన్ బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్-శృతిలయ పౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్‌కు బహుకరించారు. అదేవిధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు నీ శాలువా,మేమంటతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... టి వై జే ఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది మీడియా నేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి వారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు,శృతిలయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి,శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శోభన్ బాబు సేవాసమితి సేవాకర్తలు, ప్రముఖ గాయనీగాయకులు పాల్గొన్నారు.

## పౌర హక్కులనేత ప్రొ.హరగోపాల్ అరెస్టు అ ప్రజాస్వామీకం.

**రాజ్యాంగ హక్కులను కలారాస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్**

**అరెస్టుపై తీవ్రంగా ఖండించిన (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్**



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
మహబూబాబాద్ జనవరి 20: నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గుట్ట తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరాహారదీక్ష ప్రారంభోత్సవానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా పోలీసులుఅరెస్ట్ చేయడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు, అణిచివేత లు లేని ప్రజాస్వామ్య పాలన ఏడవ గ్యారెంటీ గా తెలంగాణలో అందిస్తామని చెప్పి డిసెంబర్2023 లో అధికారంలోకి వచ్చి, విచ్చలవిడిగా గ్రానైట్ తవ్వకాలు మొదలు పెట్టి, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పర్యావరణాన్ని, భూగర్భజలాలను,పంట లను నాశనం చేసి కార్పొరేట్ శక్తులకు,వ్యాపార లబ్ది కోసం మైలారం గుట్టను తీవ్ర నిర్బంధాల మధ్య కొనసాగిస్తున్నారు. మైలారం గ్రామ ప్రజలు ఈ గుట్ట వ్యతిరేకిస్తూ నిరసన దీక్షలు మొదలు పెడుతుంటే, పోలీసులు గ్రామ ప్రజలను,పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని, లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) తీవ్రంగా ఖండిస్తున్నది.వెంటనే అరెస్ట్ అయిన పౌర హక్కుల నాయకులతో పాటు, గ్రామస్థులను విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

TIMES OF VARTHA (21-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/21/2025 6:06 AM Page 6



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
21-01-2025



# 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావును కలిసిన అధ్యక్షుడు రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మాజీ రాజ్యసభ సభ్యుడు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావును ఆల్విన్ కాలనీ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుడు ఎత్తిరి రమేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్విన్ కాలనీ 124 డివిజన్ అధ్యక్షుడు ఎత్తరి రమేష్ ని గరికపాటి మోహన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను నాయకులను అనుసంధానం చేసుకొని రాబోవు కార్పొరేటర్ ఎలక్షన్లలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని, రాజకీయపరంగా బీసీ నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, పాల్గొనడం జరిగింది.



## 26న ఉచిత 'ఫ్రీ క్యాన్సర్ నిర్ధారణ వైద్య మెగా శిబిరం'

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దేశ వ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి తో ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నిర్మూలన కే తమ ఆసుపత్రి కృషి చేస్తుందని, రాందేవ్ ఆసుపత్రి సి ఈ ఓ డాక్టర్ యోబు తెలిపారు. కూకట్పల్లి రాందేవ్ రావ్ హాస్పటల్ నందు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 26/ 1/ 25 ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు "ఫ్రీ క్యాన్సర్ నిర్ధారణ వైద్య మెగా శిబిరం" నిర్వహించనున్నారు. .ఈ వైద్య శిబిరం నందు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, మలము ద్వార క్యాన్సర్ , గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, పలు రకముల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు క్యాన్సర్ నిర్ధారణకు అవసరమైనటువంటి మామోగ్రఫీ, X- రే, ఎమ్ ఆర్ ఐ, సి. బి. పి. లిక్విడ్ బేస్డ్ సైటాలజీ, హెచ్. పి. వి. డి.ఎన్.ఎ.టెస్టింగ్, యు.ఎస్.జి అబ్డోమెన్ వంటి పరీక్షలను, అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు ఉచితంగా నిర్వహించ నున్నట్లు, సి ఈ ఓ యోబు తెలియజేసారు. ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య మెగా శిబిరంలో అత్యంత అనుభవజ్ఞులైన గైనకాలజీ విభాగ కన్సల్టెంట్ డాక్టర్స్ డాక్టర్. ఛాయాదేవి పాల్గొననున్నారు. నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు డాక్టర్. ఎన్.డి .వి. ఎన్. శ్యామ్ ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ పెథాలజీ , గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సమక్షంలో ఉచితంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కూకట్ పల్లి లోని ప్రజలు అందరూ సద్వినియోగం చేయనుకోవాలని ఆసుపత్రి సిఈఓ యోబు కోరారు.

## తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి..

### జలమండలి యం.డి కి కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎం డి అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని బీ ఆర్ ఎస్ కార్పొరేటర్లతో ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, మహేశ్వరీ శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్, బాబురావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొంతమేరకు చేపట్టి మిగతా పనులను పెండింగులో పెట్టారనీ సత్వరం పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగునీరు కలిసి సరఫరా అవుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూకట్పల్లి డివిజన్ జలమండలి అధికారులకు స్థానిక సమస్యలపై ఎక్కటికప్పుడు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిధులకొరతతో పనులు జరగడంలేదని తెలిపారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి పైప్లైన్ ఆధునీకరణ, రిజర్వాయర్ల నిర్మాణం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. అరకొరగా మిగిలిన చిన్నపాటి పనులను కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జలమండలి ఎండీ ప్రత్యేక చొరవ తీసుకుని కూకట్పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు...

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతీయ పతాకావిష్కరణ పోలీసు గౌరవ వందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్ కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్య అతిథులకు ఆహ్వాన పత్రాలు అందించడం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు స్వాగతం పలుకుతూ సభ నిర్వహణను చేపట్టాలని ఆర్డిఓ మహబూబాబాద్ కు తెలిపారు. జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సిపిఓ, డిపిఆర్ఓ చూడాలన్నారు. ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారికి తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం, మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, డి.ఎస్పీ తిరుపతి రావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ మురళీధర్, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, మైనింగ్ అధికారి వెంకటరమణ, ఆర్.అండ్.బి ఈ.ఈ భీమ్లు, సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ డి.పి.ఆర్.ఓ. వల్లోజు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, ఫైర్ సేఫ్టీ అధికారి నాగేశ్వరరావు, డి.వై. ఎస్.ఓ జ్యోతి, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ మదన్ గోపాల్, సి -సెక్షన్ సూపరింటెండెంట్ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రైతు మహాధర్నాకు బ్రేక్

నల్లగొండ : జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ చే పట్టే రైతు మహాధర్నాకు తాత్కాలిక బ్రేక్ పడింది. రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బిఆర్ఎస్ నా యకత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతో 27వ తేదీకి విచారణ వాయిదా పడింది. వివరాల్లోకి వెళ్తే రైతుబం ధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని, రుణమాఫీలో అ న్యాయం జరిగిందని, రైతు భరోసా పేరుతో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గులాబీ పార్టీ జిల్లా కేంద్రంలో మహాధర్నాకు పిలుపునిచ్చింది. బిఆర్ఎస్ యువనేత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో ధర్నాకు నల్లగొండ క్లాక్టవర్ సెంటర్లో ఏర్పాట్లలో గులాబీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. కానీ ఈ రైతుధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. కానీ బిఆర్ఎస్ నేతలు మాత్రం ఎట్టిపరిస్థితుల్లో ధర్నా చేసి తీరుతామని, ఇది తమహక్కు.. అంటూ పిలుపునిచ్చారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో నల్లగొండలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాము జరిపి తీరుతామంటే.. పర్మిషన్ లేదని పోలీసులు చెప్పడం తో అంతా టెన్షన్ టెన్షన్గా మారింది. కానీ సభకు అనుమతి ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ నేతలు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ ఈనెల 21 నుండి 24 వతేదీ వరకు ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు నిర్వహిస్తుండటం.. 26వ తేదీన రిపబ్లిక్ డే ఉండటంతో పోలీస్ బందోబస్తు ఇవ్వడం ఇబ్బందిగా మారుతుందని హెూంశాఖ డిజి హైకోర్టుకు విన్నవించారు.

## బీర్కూర్‌లో అగ్ని ప్రమాదం.. మీసేవ దగ్ధం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కేంద్రంలో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రైతు నగర్ గ్రామంలోని మీ సేవ కేంద్రం పూర్తిగా కాలిపోయినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులో కి తెచ్చారు. మీసేవ కేంద్రంలోని కంప్యూటర్లు, రికార్డులు, కాలిపోవడంతో ఐదు లక్షల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

## నేటి నుంచి ప్రజా పాలన గ్రామసభలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు తేది 21-1-2025 నుండి 24-1-2025 వ వరకు నాలుగు రోజుల పాటు సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఆహార భద్రత కార్డులు, గృహ లక్ష్మి, రైతు భరోసా, మొదలగు పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని అధికారులు, మండల అధికారులు పాల్గొంటారన్నారు.

## బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జ్ లతోనిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జిహెచ్ఎం రాము లు పై దాడికి నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు సోమవారం మధ్యాహ్న విరామ సమయంలో నల్లబ్యాడ్జితో నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా ఎస్జిటి సంఘం కామారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అయ్యాల సంతోష్మాట్లాడుతూ రంగారెడ్డిజిల్లాతుక్కుగూడఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం రాములు పై మూకదాడి చేయడమే కాకుండా వారి విధులకు ఆటంకం ఏర్పర్చడం జరిగింది. అందుకని అలాంటి వారిపైచట్టపరమైనతీసుకోవాలని, ఇది హేయమైన చర్య గా భావించి ప్రభుత్వ వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగోపి, ఉపాధ్యాయులు సాయిరాం, చైతన్య, సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు పర్వా రెడ్డి జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి జన్మదిన సందర్భంగా వారి స్వగృములు వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపి శాల్వాతో పూలమాలవేసి కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలియజేశారు .ఈకార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రె నర్సింలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులుగోపన్ పల్లి సాయిలు,సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, మన్నె రమేష్, మన్నె నాగభూషణం, సయ్యద్ మెహరాజ్ ,పూజం జీవన్, సయ్యద్ అమిన్, గాండ్ల సాయిలు, పుల్కాంటి గంగారాం, మిత్ర బృందం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## నాళాలో పడి మృతి చెందిన షేక్ ముజ్మిల్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్, నాళా లో పడి గత నెల లో కొట్టుకుపోయి మృతి చెందిన షేక్ ముజ్మిల్ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. రూ. రెండు లక్షల రూపాయల చెక్కును మేయర్ విజయలక్ష్మి సోమవారం ఇంచార్జి బండి రమేష్ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్‌తో కలిసి ముజ్మిల్ తల్లిదండ్రులు షేక్ హుస్సేన్ హలీం బేగంలకు అందజేశారు. బండి రమేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ధన సహాయం అందేలా చేశారు. దీంతో హుస్సేన్ దంపతులు బండి రమేష్ కి మేయర్ కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అయాజ్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు..



TIMES OF VARTHA (21-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/21/2025 6:06 AM Page 7



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 21-01-2025



## 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరం

### తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ క్రాంతి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీ పిల్లలకు వాహనాలు ఇచ్చేముందు 18 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే వాహనాలు ఇవ్వగలరు లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి తుంగతుర్తి సర్కిల్ సీఐ.. శ్రీనివాస్ నాయక్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా వాహనాలు నడిపే ముందు పలు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం నిర్ణయించిన చట్టానికి అనుకూలంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని లేనియెడల చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్. పోలీస్ సిబ్బంది. విద్యార్థులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అటుకెక్కించిన రేవంత్ రెడ్డి సర్కార్..

### దేవుడి స్థలాలను సైతం వదలడం లేదు..

### 24 న జరిగే వేలం పాటను ఖచ్చితం గా అడ్డు కుంటాం..ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



గడిచిన సంవత్సర కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ అభివృద్ధిని అటుకెక్కించి ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి కె.పి.హెచ్.బి కాలనీలోని ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న వేణుగోపాల స్వామి ఆలయ మండపాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు సీజ్ చేసిన విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిపి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేణుగోపాల స్వామి ఆలయాన్ని పరిశీలించారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు లోని జిహెచ్ఎంసి ఆధీనంలో ఉండే రమ్య గ్రౌండ్ పార్కు స్థలాన్ని సైతం హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రజల సౌకర్యార్థం కె.పి.హెచ్.బి కాలనీలో మహిళా పార్కులు, చిల్డ్రన్ పార్కులను , ఆట స్థలాలను క్రికెట్ గ్రౌండ్ లను ఏర్పాటు చేశామని దానికి విరుద్ధంగా రేవంత్ రెడ్డి సర్కార్ హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మకానికి పెట్టి కోట్ల రూపాయలు దండుకోవడం దారుణమన్నారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలలో ప్రజాప్రయోజనార్థం 10% భూములను గుడులకు బడులకు పార్కులకు కేటాయించాలని ఎలాంటి కేటాయింపులు చేయకుండా వేలం పాటలు ఏ విధంగా వేస్తారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న దేవాలయ మండపానికి ఎవరికీ చెప్పకుండా ఎలా సీజ్ చేస్తారని కనీసం పంచనామా జరపకుండా ఆలయ సిబ్బందికి కమిటీకి చెప్పకుండా అధికారులు ఎలా సీట్ చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధోరణి మార్చుకోకపోతే ఈనెల 24 వ తారీఖున జరిగే వేలం పాటను అడ్డుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మందుల సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, రాజేష్, పాతూరి గోపి, పవన్, పి.ఎల్ ప్రసాద్, సాయి,తదితరులు పాల్గొన్నారు...

## సంక్రాంతి సంబరాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

- ఆటలు మానసిక వికాసంతో పాటు, ఆత్మవిశ్వాసాన్ని ఐక్యతను పెంపొందిస్తాయి: బీపీ నాయక్
- దేశానికి యువత వెన్నుముక, యువకులు సన్మార్గాన్ని ఎంచుకోవాలి: కర్నాటి కోటి


టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కమల్లు ఆవిష్కరించిన పది మండలాల సంక్రాంత్రి సంబరాల ఆటల పోటీల చివరి రోజు బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొని విజేతలకు మెమొంటోళ్లు, ప్రైజ్ మనీ లను కలకోట సొసైటీ అధ్యక్షులు చైర్మన్ కర్నాటి కోటి లతో కలిసి కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆళ్ళపాడు సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఉన్నారని నిర్వాహకులకు, కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ కన్వీనర్ కందుల పాపారావు, గ్రామ శాఖ అధ్యక్షులు బుంగ రాములు,ను అభినందించారు. గెలుపోటములు సహజ సాధారణమని, ఓటమిని ఒప్పుకొని దాని నుండి గెలుపుకు బాటలు వేయాలని తెలియజేస్తూ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాభినందనలు అందజేశారు. దేశానికి వెన్నుముక యువత, వారు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి. ఈ దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటూ భవిష్యత్తుకు భరోసాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులను బహిష్కరిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..



మా దేశంపై అక్రమ వలసదారుల దాడిని నిలిపేస్తాం. సరిహద్దులను అతిక్రమించి అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారు తిరిగి స్వస్థలాలకు పోవాల్సిందే. మా సంపదను తిరిగి దక్కించుకుంటాం' అని ట్రంప్ అన్నారు. అధికార యంత్రాంగం త్వరలోనే దేశ సరిహద్దులను తన నియంత్రణలోకి తీసుకుంటుందని చెప్పారు. అమెరికా చరిత్రలోనే అతి పెద్దదైన 'బహిష్కరణ' ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. వేలాది మంది అక్రమ ఇమ్మిగ్రెంట్లను స్వదేశాలకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు. 'దానికి ముందు బహిరంగ సరిహద్దులు, కారాగారాలు, మానసిక సంస్థలు, మహిళల క్రీడల్ని పురుషులు ఆడడం, ట్రాన్స్‌జెండర్ల గురించి కనీసం ఎవరూ ఆలోచించనైనా ఆలోచించరు. అమెరికా భూభాగంలో అక్రమంగా నివసిస్తున్న వారిని, వలస వచ్చిన నేరగాళ్లను బహిష్కరిస్తాం' అని చెప్పారు.

### అదంతా నా ఘనతే

గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి కుదిరిన ఒప్పందం తన ఘనతేనని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే యుద్ధమే వచ్చి ఉండేది కాదని అన్నారు. 'మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం తొలి దశగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించాము. నవంబరులో మన చారిత్రక విజయం కారణంగానే ఇది సాధ్యపడింది. తొలి బందీ ఇప్పుడే విడుదలయ్యాడు. ఒప్పందాన్ని తానే కుదిర్చానని బైడెన్ చెబుతున్నాడు. మంచిదే%ొ %నేను అధ్యక్షుడిగా ఉండి ఉంటే గాజా యుద్ధం జరిగేదే కాదు' అని అన్నారు. బాధ్యతలు చేపట్టబోతున్న తమ అధికార యంత్రాంగం మూడు నెలల కంటే తక్కువ వ్యవధిలోనే ఇదంతా సాధించిందని చెప్పారు. 'వారు నాలుగు సంవత్సరాలు అధ్యక్షులుగా ఉండి చేసిన దాని కంటే అధ్యక్షుడిని కాకపోయినా నేను అంతకంటే ఎక్కువే సాధించాను' అని వ్యాఖ్యానించారు. 'ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేస్తాను. మధ్యప్రాచ్యంలో గందరగోళాన్ని నివారిస్తాను. మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా అడ్డుకుంటాను' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.

### మళ్లీ వచ్చిన టిక్‌టాక్

టిక్‌టాక్‌ను ఆన్‌లైన్‌లోకి తెచ్చిన ఘనత కూడా తనదేనని ట్రంప్ చెప్పారు. చైనీయులకు చెందిన వీడియో–షేరింగ్ యాప్‌ను కాపాడేందుకు అమెరికా ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుతుందని తెలిపారు. 'నేను ప్రమాణస్వీకారం చేయకముందే మీరు ఊహించని ఫలితాలను చూస్తున్నారు. ఇదంతా ట్రంప్ ప్రభావమేనని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. ఈ రోజు టిక్‌టాక్ మళ్లీ వచ్చింది. దానిని మనం కాపాడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే దాని ద్వారా అనేక ఉద్యోగాలను కాపాడగలుగుతాం. మన వ్యాపారాన్ని చైనాకు అప్పగించబోవడం లేదు. టిక్‌టాక్‌లో అమెరికాకు 50 శాతం వాటా ఉండాలన్న షరతు పైనే టిక్‌టాక్‌కు అంగీకరించాను' అని ట్రంప్ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వాగతం పలికిన మైనేని మంజుల..





టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

ఈనెల 20వ తేదీన దావోసు లో జరిగే వరల్డ్ ఎకనామిక్ వార్షిక సదస్సులో పాల్గొనటానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు స్విట్జర్లాండ్ లోని జ్యూరిస్ లో తెలుగు అమ్మాయి మధిర నియోజకవర్గ బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్ కుమార్తె మైనేని మంజుల స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురు ముఖ్యమంత్రులు మంజులను అభినందించారు.

## రేవంత్ సర్కార్‌కు చుక్కలు చూపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)..

కె టిఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, శాసమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, ఇది తెలంగాణ భ వన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్ అని,ప్రజల కు తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. అధికారం కోల్పోయిన కూడా పోరాటపటిమ పోలేదన్న రీతిలో కాం గ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ కా ర్మిక విభాగం పోరాడుతుందని పేర్కొన్నారు. హ మాలీల సమస్యలు ఏంటో తెలుసుకోకుండానే చా లా మంది ము ఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో పనిచేశారని, కానీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదటి 15 రోజుల్లోనే హమాలీలను పిలుచుకొని మాట్లాడి వాళ్ళ సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. కెసిఆర్ సిఎం కాకముందు ఎనిమిది రూపాయలు ఉన్న హమాలీ కూలీ ఆయన హయాంలోనే 26 రూపాయలకు చేరిందని తెలిపారు. కరోనా కాలంలో కెసిఆర్ చెప్పే మాట వినేందుకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా టీవీల ముందు ఎదురుచూశారని అన్నారు. 35 లక్షల మంది వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అన్న కెసిఆర్ మనసున్న ముఖ్యమంత్రిగా, కార్మిక పక్షపాతిగా నిలిచారని చెప్పారు. కరోనా కాలంలో వలస కార్మికులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు సహాయం చేసి, భోజనం పెట్టి ప్రత్యేకంగా రైళ్ళను ఏర్పాటు చేసి వాళ్ళందరినీ స్వస్థలాలకు పంపిన ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో కెసిఆర్ ఒక్కరే అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో కింగ్‌ఫిషర్ రీ ఎంట్రీ




**హైదరాబాద్ :** తెలంగాణ బీర్ల మార్కెట్లో 60 నుంచి 70 శాతం వాటా కలిగిన యునైటెడ్ బేవరీస్ కంపెనీ (యూబీఎల్) రాష్ట్రంలో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచినా, తయారీదా రులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయనీ, వాటికి తోడు తమ కంపెనీకి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈ కంపెనీ ఈ నెల 8న ప్రకటించిన విషయం విదితమే. దాంతో గత రెండు వారాలుగా రాష్ట్రంలో ఆ కంపెనీకి చెందిన కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్ల సరఫరా నిలిచిపోయింది. ఈ క్రమంలో యూబీఎల్ తాజా ప్రకటన మందుబాబులకు ఊరటనిచ్చింది. ధరల పెంపునకు సంబంధించి కంపెనీ 33.1 శాతం పెంచాలని కోరగా, సర్కార్ 15 నుంచి 20 శాతం వరకు పెంచడంతో పాటు పాత బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ నేపథ్యం లోనే బీర్ల సరఫరాను రాష్ట్రంలో పునరుద్ధరిస్తున్నట్టు ఆ కంపెనీ వెల్లడించినట్టు తెలుస్తోంది.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)..

సంతకాలు పెట్టారు. పోతిరెడ్డిపాడు, రాయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కళ్లు మూసుకుని ఉన్నారు. కెసిఆర్ పాలనలో కృష్ణా జలాల నీటి వాటాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. 298 టీఎంసీ లకి సంతకాలు చేసిన డాక్యుమెంట్స్ ఉన్నాయి అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## కుక్కల నిధులు గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి)..



సమర్థవంతంగా నిర్వహించాల్సించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. కానీ భువనగిరి మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు 35 వార్డులలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎన్ని వీధి కుక్కలను ఎప్పుడు పట్టుకుపోయారు? అందులో ఎన్ని కుక్కలను మున్సిపల్ అధికారులు డాగ్ యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌కు పశుసంవర్ధక శాఖ అధికారులతో సంప్రదించి తరలించారు? అందులో ప్రతిరోజు ఎన్ని వీధి కుక్కలకు హన్మాపూర్‌లో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సెంటర్‌లో నిర్వహించారన్నది భువనగిరి పట్టణ ప్రజలకు అయోమయాన్ని గురిచేస్తుంది.? అంతేకాక మున్సిపల్ అధికారులు 14వేల వీధి కుక్కలను పట్టుకొని కుటుంబ నియంత్రణ సెంటర్‌లో ఆపరేషన్లు నిర్వహించినట్లు కాకి లెక్కలు చూపుతో లక్షలాది రూపాయలు కాజేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని తెలుసుకున్న వీధి శునకాలు సిగ్గుతో తలదించుకోవడం విశేషం.. శునకాల పేరిట ప్రభుత్వనిధులు కాజేసిన విషయంపై ఆలస్యంగా వెలుగు చూసింది. నిద్ర దుర్వినియోగంపై సమగ్ర విచారణ జిల్లా కలెక్టర్ జరపాలని వివిధ వీదుల్లో సంచరిస్తున్న శనకాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేగాక ప్రజాధనాన్ని శునకాల పేరిట తప్పుడు లెక్కలు చూపిస్తూ నిధులను దుర్వినియోగం చేసిన వారిని కచ్చితంగా శిక్షించాలని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి వార్డులలో యధా విధిగా వందలాది వీధి కుక్కలు సంచరించడం విశేషం.. పైపెచ్చు పెద్దలకు, చిన్నారులకు యధావిధిగా వీది కుక్కలు దాడులు చేసి కరవడం, వారు గాయాల పాలకావడం, అంతేగాక ఏరియా ఆసుపత్రిలో యాంటీ రాబిస్ వైరస్ టీకాలు లేకపోతే, హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు తరలివెళ్లి చికిత్సలు పొందడం తెలిసిందే.. అంతేకాక వీధికుక్కల స్వైర విహారంపై మున్సిపల్ అధికారులకు పలు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపనపోవడంలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా వీధి కుక్కలతో పాటు పందులు గుంపులు గుంపులుగా సంచరించడంతో ప్రజలు రోగాల బారిన పడటం సర్వసామాన్యంగా జరిగిపోతున్న విషయమని ప్రజలు ఆలోచిస్తున్నారు. అంతేకాక భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పందుల పెంపకం దారులకు గతంలో పలుమార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గుంపులు గుంపులుగా పందులు పట్టణ పురవీధుల్లో తిరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని హెచ్చరించినప్పటికి ఎవరు పట్టించుకోకపోవడంతో గుంపులు గుంపులుగా వందలాది పందులు వార్డులలో సంచరిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం పందుల పెంపకానికి పట్టణానికి మూడు కిలోమీటర్ల వెలుపల ప్రభుత్వ స్థలాలను కేటాయించిన విషయం తెలిసింది. అయినప్పటికీ పందుల పెంపకం దారులు వారు పెంచే వందలాది పందులను యధావిధిగా పట్టణంలోని వీధుల్లో వదిలేస్తున్న మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని ప్రజల ఆరోపిస్తున్నారు.